క్లుప్తంగా

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

బయ్యారం: కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవావరం స్థానిక సొసైటీ ఆవరణంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాటాడారు. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న బయ్యారానికి చెందిన జవాన్ అజహర్ ఇంటికి వెళ్లి సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేషన్ సరుకుల తూకంలో తేడా రావొద్దు


మాట్లాడుతున్న తహసీల్దార్ నరేష్

నెల్లికుదురు: రేషన్ సరుకుల పంపిణీ తూకంలో తేడా రాకుండా లబ్ధిదారులకు అందించాలని తహసీల్దార్ సీహెచ్ నరేష్ వివిధ గ్రామాల రేషన్ డీలర్లకు ఆదేశించారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ.. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో పారదర్శకత పాటించి రేషన్ సరఫరా నిరాటంకంగా జరగాలని తెలిపారు. ముఖ్యమైన అంశాలపై డీలర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.

స్థల పరిశీలన

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో పాఠశాల నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్ శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఓంనారాయణ లోయ, చౌడవరపు మోహన్ రావు, ఎస్వీ.నాగేశ్వర్ రావు, శ్రీరంగం మురళీ ఉన్నారు.

సుదర్శన చక్ర కళావాహన హోమం


హోమం చేస్తున్న అర్చకులు

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోశ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివారి ఆలయంలో భిన్నమైన సుదర్శన చక్రం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు అర్చకులు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈమేరకు ఆలయ విమాన గోపురంపై ఏర్పాటు చేసిన సుదర్శన చక్రం భిన్నమైన నేపథ్యంలో అదే స్థానంలో నూతనంగా మరో సుదర్శన చక్రాన్ని పునఃప్రతిష్ఠించడానికి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జూన్ 3, 4, 5వ తేదీలలో పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరుగనుండగా భిన్నమైన సుదర్శన చక్రంను ప్రత్యేక పూజలు చేపట్టి తొలగించారు.

సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్/కురవి/కేసముద్రం: సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు . అనంతరం సంఘం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మానుకోట పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, కురవి మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, కేసముద్రం మండల కార్యదర్శి జల్లె జయరాజ్, నాయకులు వెంకన్న, రవి, షర్ఫుద్దీన్, గట్ల రమేశ్, యాకన్న, జాటోత్ మంగీలాల్, కనకలక్ష్మీ, వీరునాయక్ పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా పైపులైన్ తవ్వకాలు



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని 21, 35 వార్డుల్లో వెంకటేశ్వర్ల బజార్‌లో మిషన్ భగీరథ నూతన పైపులైన్లను ఇష్టానుసారంగా తవ్వి వదిలిపెట్టడంతో స్థానిక ప్రజల తాగునీరు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తాగునీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

గోపాలమిత్రల గోడు..

పట్టించుకునే వారు కరువు
- 8నెలలుగా అందని వేతనాలు
- గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీలు నీటి మూటలేనా..?
- పల్లెల్లో పశుసంపద పెంపునకు కృషి
- ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నపం


పశువైద్య శిబిరంలో సేవలు అందిస్తున్న గోపాలమిత్రలు (ఫైల్)

గూడూరు: పశువుల ఆరోగ్యం, పాడి సంపద అభివృద్ధికి పాటుపడుతూ, పశువైద్యాధికారులు, రైతులకు మధ్యన అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్న గోపాలమిత్రల గోడు వినేవారే కరువయ్యారు. 2000–2001 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో పాడి, పశు సంపదను పెంచడానికి అప్పటి ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ పర్యవేక్షణలో 10వ తరగతి పాసైన వారికి, 6నెలల శిక్షణ ఇచ్చి గోపాలమిత్రలుగా నియమించారు. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో 150 మంది ఉండగా, మహబూబాబాద్, డోర్నకల్ డివిజన్‌లలో 38 మంది గోపాలమిత్రలు విధులు నిర్వర్తిస్తున్నారు.

సంతతిని పెంచడమే లక్ష్యం

అధిక పాల దిగుబడులను ఇచ్చే ముర్రా జాతి గేదెలు, జెర్సీ, పుంగనూరు, సాయివాల్, ఒంగోలు గిత్తల సంతతిని పెంచడానికి, కృత్రిమ గర్భధారణ చేయడంలో కీలక భూమిక పోషించడానికి గోపాలమిత్రలను నియమించారు. పల్లెల్లో తిరుగుతూ రైతులను చైతన్యవంతులను చేసి పశు సంతతిని పెంచడంతోపాటు, పశువైద్య సిబ్బందికి పలురకాల పనులలో సహకారం అందిస్తారు. వ్యాక్సినేషన్, డీవార్మింగ్ వంటి కార్యక్రమాల్లో గోపాలమిత్రల సేవలను వినియోగించుకుంటున్నారు. ప్రతినెల 120 పశువులకు కృత్రిమ గర్భధారణ చేయాల్సి ఉంటుంది. పశువులు ఎదకొచ్చిన సమయాన్ని గుర్తించి మేలు రకం జాతి వీర్యాన్ని రైతు ముంగిటే కృత్రిమ గర్భధారణ చేస్తుంటారు.

ఆఫీస్ సబార్డినేటర్లుగా నియమిస్తామని హామీ

ప్రభుత్వం 2000 సంవత్సరంలో నియమించగా, 2008 వరకు గోపాలమిత్రలు వలంటీర్లుగా పనిచేశారు. అప్పుడు కృత్రిమ గర్భధారణ చేస్తే, టీకాలు వేస్తే రైతులు ఇచ్చే పారితోషికంతోనే జీవనం కొనసాగించాల్సిన దుస్థితి ఉండేది. 2008లో ప్రభుత్వం గుర్తించి నెలకు గౌరవ వేతనంగా రూ.1200, 2009లో రూ.2000, 2011లో రూ.3500, 2019నుంచి రూ.8500ల గౌరవ వేతనం ఇచ్చేది. ఆ తరువాత 2023నుంచి పీఆర్సీతో కల్పి నెలకు రూ.11,050 చెల్లిస్తున్నారు. 8నెలలుగా అందడం లేదు. గతంలో పాలకులు రెగ్యులరైజ్ చేసి ఆఫీస్ సబార్డినేట్లుగా నియమిస్తామని ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని ఆవేదన వెలిబుచ్చుతున్నారు.

ఆశలు ఆవిరి చేశారు..



గోపాలమిత్రగా 25 ఏళ్లుగా పనిచేస్తున్నాం. పాలకులు తమను రెగ్యులరైజ్ చేస్తారని ఆశించాం. పల్లెల్లో తిరిగి పశు సంపద పెంపునకు కృషి చేశాం. తెలంగాణ వచ్చాక తమ జీవితాలు మారిపోతాయని ఆశించాం. కానీ భంగపాటు తప్పలేదు. ఇప్పటికైనా ఖాళీగా ఉన్న పశు వైద్యశాలల్లో ఆఫీసు సబార్డినేటర్లుగా నియమించి, గోపాలమిత్రల కుటుంబాలను ఆదుకోవాలి.

– జెర్రిపోతుల సుధాకర్, సంఘం జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత ప్రజలదే

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


కురవి: ఇళ్ల పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కురవి: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సల్లంగా ఉండాలని మహిళలు ఆశీర్వదించాలని, ప్రభుత్వాన్ని కాపడుకునే బాధ్యత ప్రజలదేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సీరోలు, కురవి మండలాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో డోర్నకల్‌లో ముసలోడు, కొడుకు, బిడ్డ పోటీపడే లొల్లి నడుస్తుందని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్లు పున్నం చందర్, విజయ, ఎంపీడీఓ వీరబాబు, ఎంపీఓ గౌస్, చైర్మన్‌లు గార్లపాటి వెంకటరెడ్డి, ఇస్లావత్ సుధాకర్, నల్లు సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, బండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక నియంత్రణలో అధికారులు విఫలం

నర్సింహులపేట: ఇసుక అక్రమ రవాణాను నియంత్రణలో అధికారులు విఫమయ్యారని ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు ఇళ్లు రాని వారికి రెండో విడతలో మంజూరు అవుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్‌బాబు, ఎంపీడీఓ యాకయ్య, రమేశ్, అలువాల శ్రీనువాస్, రేఖ అనిల్, కడుదుల రామకృష్ణ, పోన్నం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టునాయక్, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, తహసీల్దారు సునీల్ కుమార్, ఎంపీడీఓ వివేక్‌రామ్ పాల్గొన్నారు.

డోర్నకల్: సంక్షేమ పథకాలను అర్హత ప్రకారమే ఎంపిక చేస్తున్నామని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ పేర్కొన్నారు. స్థానిక బిషప్ అజరయ్య ఫంక్షన్ హాలులో శుక్రవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు ఇమ్మానియల్, ఎంపీడీఓ శ్రీనివాసనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు జగదీష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు సుమేర్‌చంద్‌జైన్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి


ధర్నా చేస్తున్న కార్మికులు

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీలో 205 మంది అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తుండగా వారిలో 143 మంది పారిశుద్ధ్య కార్మికులే ఉన్నారని, వారి వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి, రేషపల్లి నవీన్, యూనియన్ నాయకులు మధుసూదన్, రమణ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా చేసి మేనేజర్ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అవుట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు ఐదునెలలుగా పెండింగ్‌లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పెరుగు కుమార్, మంద శంకర్, రాములు, విజయ్, నాగేశ్వర్‌రావు, శ్రీను, నవీన్, మల్లికాంబ, రవి, అచ్చమ్మ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

నెల్లికుదురు: ప్రభుత్వ అనుమతులున్న నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులనే విక్రయించాలని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుడు ఏ.శ్రీనివాసరావు విత్తన, ఎరువుల డీలర్లకు సూచించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల విత్తన, ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే విత్తన చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ నరేష్, ప్రొబేషనరీ ఎస్సై శివరామకృష్ణ, ఏఓ ఎస్‌కే యాస్మిన్, ఏఈఓలు, డీలర్లు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపికలు


మాట్లాడుతున్న జితేందర్‌రెడ్డి

మహబూబాబాద్ అర్బన్: జూన్ 14, 15వ తేదీలో జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు బ్యాడ్మింటన్ క్రీడా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎం.జితేందర్‌రెడ్డి, డాక్టర్ కొమ్ము రాజేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్ -11నుంచి అండర్-19 వరకు బాల, బాలికలకు సింగల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో వేర్వేరుగా ఎంపికలు నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు 9885160230, 8008204197 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఎంట్రీలకు చివరి తేదీ జూన్ 10వ తేదీ, సింగిల్స్‌కు రూ.300ఫీజు, డబుల్స్‌కు రూ. 500ఫీజు, మిక్స్‌డ్ డబుల్స్ రూ. 500 ఫీజు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో సభ్యులు రావుల మురళీ, సతీష్, సాంబమూర్తి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కేసముద్రం: పంటలకు కనీస మద్దతు ధర పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతిరావు పూలే సెంటర్‌లో ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పాదిల నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరాచారి, ఉపేందర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కురవి: నేడు వరంగల్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు జరిగే సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ పోలేపాక ఎల్లయ్యమాదిగ శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో మిర్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయులు సైబర్ నేరాలపై, పోక్సో చట్టాలపై అవగహన కలిగి ఉండాలి షీ టీం ఎస్సై సునంద, సైబర్ క్రైం ఎస్సై కరుణాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏకశిల ఏంజిల్స్ హైస్కూల్‌లో శుక్రవారం ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో షీటీం పోలీస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు డ్రగ్స్, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీజీఈ మండుల శ్రీరాములు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, షీటీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

మహబూబాబాద్: ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వీరయ్య డిమాండ్ చేశాడు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశాడు. కొత్తవారికి జాబ్ కార్డు ఇవ్వాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజన్న, యాకుబ్, వెంకన్న, సైదులు, గణేష్, వీరభద్రం, బ్రహ్మచారి పాల్గొన్నారు.

బీటీ-3 పత్తి విత్తనాలకు అనుమతి లేదు


పెద్దవంగర: రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

పెద్దవంగర: నిషేధిత బీటీ–3 విత్తనాలను సాగు చేయొద్దని మండల వ్యవసాయాధికారి గుగులోతు స్వామి నాయక్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నకిలీ విత్తనాలపై ఏఈఓ యశస్విని ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీటీ–3 విత్తనాలు దీర్ఘకాలంలో భూసారాన్ని దెబ్బతీస్తాయని, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతాయని వివరించారు.

గూడూరు: బీటీ–3 పత్తి విత్తనాలకు భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేదని, గ్రామాల్లో ఎవరైనా విక్రయిస్తే సమాచారం అందించాలని సీఐ సూర్యప్రకాష్, ఏఓ అబ్దుల్‌మాలిక్ అన్నారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభవాని, ఎస్సై గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

తొర్రూరు: ఉచిత వైద్యశిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. హెచ్ఆర్‌జీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జూన్ 1న పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఉచిత వైద్యశిబిరం వివరాలను శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఝాన్సీరెడ్డి వెల్లడించారు. వైద్యులు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహిస్తారన్నారు. శిబిరాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు, డాక్టర్ పానుగోటి సోమేశ్వరరావు, సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మంగళపల్లి రామచంద్రయ్య, మోత్కూరి రవీంద్రాచారి పాల్గొన్నారు.

పైపుల ధ్వంసంపై కేసు నమోదు

డోర్నకల్: సాగునీటి పైపులను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ ఎస్సై గడ్డం ఉమ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అమ్మపాలెం గ్రామానికి చెందిన సొల్లేటి కృష్ణమూర్తి సుమారు 30 ఏళ్ల క్రితం అంకతి చంద్రయ్య భూమి నుంచి సాగునీటి పైపులను ఏర్పాటు చేసుకునేందుకు 30 గజాల స్థలం కొనుగోలు చేశాడు. కొంత కాలం తరువాత భూమిని రాందేని నాగేశ్వర్‌రావు కుటుంబం కొనుగోలు చేసింది. ఇటీవల తమ భూమిలో పైపులు వేశారంటూ నాగేశ్వర్‌రావు పైపులను ధ్వంసం చేశాడు. పైపుల ధ్వంసంపై సొల్లేటి కృష్ణమూర్తి ఫిర్యాదు మేరకు రాందేని నాగేశ్వర్‌రావుతో పాటు అతడి కుమారుడు చిట్టిబాబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్త సమాచారం

గోవులను తరలిస్తే కఠిన చర్యలు

మహబూబాబాద్ రూరల్/కురవి: బక్రీద్ సందర్భంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ పి.సర్వయ్య అన్నారు. రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని జామండ్లపల్లి, కంబాలపల్లి గ్రామాల్లో శుక్రవారం చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి.దీపిక, సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలి

కురవి: రైతులు సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలని మల్యాల కేవీకే శాస్త్రవేత్తలు రాంబాబు, డాక్టర్ క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ నరసింహరావు, ఏఈఓలు రాజేశ్వరీ, విజేందర్, దేవా, రమ్య పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు ప్రహరీ నిర్మించాలి

గార్ల: గార్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గార్ల సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించి మాట్లాడారు.

పేదల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి

మరిపెడ రూరల్: పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని వీరారం కాంగ్రెస్ యువజన నాయకుడు కొప్పుల గోపి అన్నాడు. మండలంలోని వీరారం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కేలోతు వెంకన్న, మంగిలాల్, దుస్సా లింగమల్లు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

గూడూరు: మండలంలోని మట్టెవాడ శివారు కొంగరగిద్దలో శుక్రవారం ఓ వ్యక్తి మృతిచెందాడు. అతనికి కూతుళ్లు ఉన్నారు. గ్రామ పెద్దలు పెద్ద కూతురుతో తండ్రికి తలకొరివి పెట్టించారు.

ప్రభుత్వ బడుల అభివృద్ధికి కృషి చేయాలి

తొర్రూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరు కృషి చేయాలని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రామ పెద్దలు, ఎస్ఎంసీ, యూత్ సభ్యులు, మహిళలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కేసముద్రం: మండలంలోని ధన్నసరికి చెందిన సీహెచ్.వెంకన్న అనే వ్యక్తి శుక్రవారం ద్విచక్ర వాహనంపై కేసముద్రంవైపునకు వెళ్తుండగా, బోడ తండా సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. గాయాలు కాగా స్థానికులు మానుకోటలోని ఓ ఆసుపత్రికి తరలించారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం



కేసముద్రం: ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న మున్సిపాలిటీ పరిధిలోని సబ్‌స్టేషన్‌తండాకు చెందిన ఆర్మీ జవాన్ మాలోత్ రాజును, ధన్నసరి క్రాస్ రోడ్డు వద్ద ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం యజమాని దారావత్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దారావత్ రమారవీందర్, నానబాల రమేశ్, నాగ పాల్గొన్నారు.

హద్దులు ఏర్పాటు చేయాలి

గార్ల: గార్ల పెద్దచెరువులో ఆక్రమణకు గురైన శిఖం భూమికి హద్దులు వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో సత్యవతి, పెద్దవెంకటేశ్వర్లు, రాజారావు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గూడూరు: యోగాతో ప్రతీ ఒక్కరు ఆరోగ్యవంతంగా జీవించవచ్చని యోగా శిక్షకుడు దోసపాటి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఆయూష్మాన్ యోగా మందిర్‌లో శుక్రవారం యోగా దినోత్సవ ప్రణాళికను ప్రారంభించారు.

ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

డోర్నకల్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మేకల రామారావు డిమాండ్ చేశాడు. స్థానిక బైపాస్ రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం ఉద్యమకారుల డిమాండ్లతో కూడిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పర్షా నాయక్, వెంకన్న, అస్తర్, కొమరెల్లి పాల్గొన్నారు.

మహిళపై లైంగిక దాడి

డోర్నకల్: మండలంలోని ఓ గిరిజన తండాలో ఒంటరిగా ఉన్న మహిళపై లైంగిక దాడి జరిగింది. డోర్నకల్ సీఐ బి.రాజేష్ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గిరిజనతండాకు చెందిన మహిళ గొడవల కారణంగా భర్తతో విడిపోయి తల్లి ఇంటి సమీపంలో ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. గురువారం రాత్రి కుటుంబ సభ్యులు ఊరు వెళ్లగా మహిళ ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన అదే తండాకు చెందిన బోడ ఉదయ్ మహిళపై లైంగిక దాడి జరిపాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

ఉద్యోగ విరమణ తప్పదు

నర్సింహులపేట: ఉద్యోగికి విరమణ తప్పదు అని ఎంపీడీఓ కిన్నెర యాకయ్య అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ చిలూరు అంజయ్య పదవి విరమణ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లలితాదేవి ఆలయంలో పూజలు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణంలోని పురాతన నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నూతనంగా నిర్మించిన లలితాదేవి అమ్మవారి ఆలయంలో అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు శుక్రవారం పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లలితాదేవి అమ్మవారిని దర్శించుకుని తమను అనుగ్రహించాలని వేడుకున్నారు.

సౌకర్యం కల్పిస్తే భవనంలోకి వెళ్తాం..

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో ఆశ్రమ బాలికల పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తే అట్టి భవనంలోకి వెళ్తామని పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం బి.బాబు శుక్రవారం తెలిపారు. శుక్రవారం 'సాక్షిలో' 'ప్రారంభానికి నోచుకోని ఆశ్రమ బాలికల పాఠశాల' అనే శీర్షికన ప్రచురితమైంది. దీనికి పాఠశాల హెచ్ఎం బాబు స్పందించారు. సౌకర్యాలు కల్పిస్తే అన్ని సమకూరిస్తే అట్టి బిల్డింగ్‌లోకి వెళ్తామని తెలిపారు.

కొనుగోలు కేంద్రంలో ధాన్యం చోరీ

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో సుమారు 5క్వింటాళ్ల ధాన్యం గుర్తు తెలియని వ్యక్తులు తీశారని రైతు మందుల చంద్రయ్య శుక్రవాం తెలిపాడు. జయపురం గ్రామానికి చెందిన చంద్రయ్య తనకున్న 200 బస్తాల ధాన్యంను గురువారం తీసుకొచ్చాడు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యాబోధన

గార్ల: సబ్జెక్ట్‌ల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని హెచ్ఎం జి.వీరభద్రం అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లితండ్రులతో నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం పాల్గొని మాట్లాడారు.

బయ్యారం: ప్రభుత్వబడిలో పిల్లలను చేర్పించాలని ఉప్పలపాడు ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం లక్ష్మీనర్సింహాపురం, జనార్ధనపురం హ్యాబిటేషన్లలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.

కురవి: ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని మోద్గులగూడెం హైస్కూల్ శాశ్వత దాత వేంశెట్టి చంద్రయ్య అన్నారు. శుక్రవారం హెచ్ఎం సత్యనారాయణచారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పాఠశాల చైర్‌పర్సన్‌లు కొత్త శారద, షేక్ మైబా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.